వంకాయంత వజ్రం కథ

డా॥ఎం.హరికిషన్



ఒకరోజు ఒక చింతకాయంత చిన్నోడు పెసరగింజంత పెళ్ళాంతో సెనక్కాయంత సేనుని దున్నుతా వున్నాడు.

అలా పొలం దున్నుతావుంటే ఆ చింతకాయంత చిన్నోడికి ఆ సెనక్కాయంత సేనులో వంకాయంత వజ్రం దొరికింది.

వెంటనే ఆ చింతకాయంత చిన్నోడు ఆ వంకాయంత వజ్రాన్ని తీసుకోని పోయి బీరకాయంత బీరువాలో పెట్టి తాటికాయంత తాళం వేసినాడు.

అది చూసిన దోసకాయంత దొంగోడు ఒకడు రాత్రిపూట మట్టసంగా ఆ తాటికాయంత తాళం పగులగొట్టి బీరకాయంత బీరువాలోంచి వంకాయంత వజ్రాన్ని ఎత్తుకోని పోయినాడు.

ఆ దోసకాయంత దొంగోడు వంకాయంత వజ్రాన్ని ఎత్తుకోని పోతావుంటే చూసి ఒక మునక్కాయంత ముసిలామె వెంటనే ఒక పొట్లకాయంత పోలీసుకు ఫోను చేసి చెప్పింది.

వెంటనే ఆ పొట్లకాయంత పోలీసు కాకరకాయంత కారేసుకోని వచ్చి ఆ దోసకాయంత దొంగోన్ని పట్టేసుకున్నాడు.



ఆ పొట్లకాయంత పోలీసు ఆ దోసకాయంత దొంగోన్ని జీడికాయంత జైలులో వేసినాడు.

బెండకాయంత బెత్తంతో సావగొట్టినాడు. ఆ దెబ్బలకు తట్టుకోలేని ఆ దోసకాయంత దొంగోడు మట్టసంగా వంకాయంత వజ్రాన్ని ఆ పొట్లకాయంత పోలీసుకు ఇచ్చేసినాడు.

ఆ పొట్లకాయంత పోలీసు ఆ వంకాయంత వజ్రాన్ని తీసుకోని పోయి తిరిగి చింతకాయంత చిన్నోనికి ఇచ్చేసినాడు.



వంకాయంత వజ్రం కథ

డా॥ఎం.హరికిషన్

94410 32212